ఇంటిగ్రేటెడ్ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలి

- విద్యా మంత్రి సబితకు టిఎస్‌జిహెచ్‌ఎంఎ వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కనీస సంఖ్యలో విద్యార్థుల్లేని స్కూళ్లను ఎక్కువ వనరులున్న మరో పాఠశాలలో విలీనం చేయాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ (టిఎస్‌జిహెచ్‌ఎంఎ) డిమాండ్ చేసింది. ఆ పాఠశాలలకు మరిన్ని సౌకర్యాలు కల్పించి, అవసరమైన ఉపాధ్యాయులను నియమించి ఇంటిగ్రెటెడ్ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రాజభానుచంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి, కోశాధికారి ఎస్ గిరిధర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎ కృష్ణ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావుకు మెయిల్ ద్వారా పంపించారు. విద్యార్థుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుని భౌగోళికంగా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి మండలానికీ కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని వివరించారు. ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. పాఠశాల విద్యాశాఖలో అన్ని క్యాడర్ల పోస్టులకూ అర్హతగల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ విధానంలో బదిలీలు నిర్వహించాలని కోరారు. ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్రానికి ప్రత్యేకమైన సర్వీసు నిబంధనలు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. 2021-22 విద్యాసంవత్సరంలోనే రూ.2 వేల కోట్లు ఖర్చు చేయాలనీ, ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లు అందించి ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామాల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు ఉన్నత పాఠశాలలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఉన్నత పాఠశాలకూ గెజిటెడ్ హెచ్‌ఎంను నియమించాలని తెలిపారు. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలకు అనుబంధంగా ప్రీప్రైమరీ తరగతులను నిర్వహించాలని కోరారు.

రేపు మంత్రి మండలి సమావేశం

- లాక్‌డౌన్ ఎత్తివేతపై నిర్ణయం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మంత్రులకు వివరించనున్న సిఎం
- 9న డయాగ్నోస్టిక్ కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జూన్ 8న మధ్యాహ్నం రెండు గంటలకు ప్రగతిభవన్‌లో జరగనుంది. సిఎం కెసిఆర్ అధ్యక్షతన జరిగే కేబినేట్ అజెండాకు సంబంధించి మంత్రులకు ఆదివారం సమాచారం అందింది. కరోనా పరిస్థితి, వైద్య సేవలు, వ్యాక్సినేషన్, ఇరిగేషన్, రైతుబంధు, వ్యవసాయ పనులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, తదితర అంశాలపై కేబినేట్‌లో చర్చించనున్నారు. రాష్ట్రంలో కరోనా కేసులు తగ్గుతున్న నేపథ్యంలో ప్రస్తుతం అమలులో ఉన్న లాక్‌డౌన్ ఎత్తివేయడం కానీ మరిన్ని సడలింపులు ఇచ్చి రాత్రి వేళ కర్ఫ్యూ అమలు చేయడంపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. వానాకాలం పంటల సాగు పనులు ప్రారంభమైన నేపథ్యంలో, పంట పెట్టుబడి సాయం, కల్తీ విత్తనాలు అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు, ఎరువులు క్రిమిసంహారక మందుల లభ్యత, తదితర వ్యవసాయ సంబంధిత అంశాలపై చర్చించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్ఠ చర్యల కారణంగా రెండవ వేవ్ కరోనా తగ్గుముఖం పడుతున్న పరిస్థితుల్లో...శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలను సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయి. థర్డ్ వేవ్ రానున్నదనే వార్తల నేపథ్యంలో థర్డ్ వేవ్‌ను కూడా సమర్థవంతంగా ఎదుర్కునేందుకు రాష్ట్ర వైద్యశాఖ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సన్నద్ధత తగు ఏర్పాట్ల మీద ప్రభుత్వం దృష్టిపెట్టింది. లాక్‌డౌన్‌తో రాష్ట్ర ఖజానా దాదాపు ఖాళీ అయిన నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధుల సేకరణ, తదితర ఆర్థిక అంశాలను సిఎం కెసిఆర్ మంత్రులకు వివరించనున్నారు.

మంగళవారం ప్రారంభించాలనుకున్న 19 జిల్లాల్లో 19 డయాగ్నస్టిక్ సెంటర్లను జూన్ 9న ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అందరు మంత్రులు ఏక కాలంలో పాల్గొని ఒకే రోజు ఒకే సమయంలో 19 సెంటర్లను ప్రారంభించాలని సిఎం నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, మంత్రులు లేని చోట ఇతర ప్రముఖులను ఆహ్వానించి వారి చేతుల మీదుగా డయాగ్నస్టిక్ సెంటర్లను ప్రారంభించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఎవరెవరు ఎక్కడెక్కడ పాల్గొనాలనే విషయం మీద కూడా మంత్రి మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు.

సుద్దాల హనుమంతుకు సిఎం నివాళి

తెలంగాణ సాయుధ రైతాంగ సాంస్కృతిక పోరాట యోధుడు సుద్దాల హనుమంతు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆయనకు నివాళు లర్పించారు. తన సాహిత్యం, పాట ద్వారా నాటి ప్రజల్లో స్ఫూర్తిని నింపి తెలంగాణ విముక్తి కోసం బలహీన వర్గాల ప్రతినిధిగా సాంస్కృతిక సమరం నడిపిన గొప్ప ప్రజా కళాకారుడు సుద్దాల అని సిఎం స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ప్రజాస్వామిక పోరులో సుద్దాల స్ఫూర్తి ఇమిడి ఉందని కెసిఆర్ తెలిపారు.

నిరసన తెలుపుతున్న రైతులు

ధాన్యం కొనుగోలు చేయండి

- రోడ్డుపై రాళ్లు పెట్టి రైతుల నిరసన
- రైతులను సముదాయించిన కొడంగల్ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అన్నం పెట్టే అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు. పంటను సాగు చేసినప్పటి నుంచి అమ్ముకునేంత వరకూ రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు తరలించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వికారాబాద్ జిల్లా పరిగి రైతులు ఆదివారం హైదరాబాద్-బీజాపూర్ హైవేపై రాళ్లు అడ్డంగా పెట్టి నిరసన తెలిపారు. గ్రామాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో నేరుగా మిల్లు దగ్గరకు వచ్చినా కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోయారు. సదురు రైస్ మిల్లర్ యజమాని ధాన్యం కొనుగోలు ఆపేశామని బోర్డు పెట్టడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు రోజులుగా ప్రయివేటు వాహనాలకు డబ్బులు కడుతూ ఆన్‌లోడ్ కోసం వేచిస్తున్నామనీ, ఇప్పుడు కొనుగోలు చేయమంటే మా పరిస్థితి ఏదంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే తమ ధ్యాసం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని బీష్మించుకు కూర్చున్నారు. పోలీసులు వచ్చి రైతులను సముదాయించి, మిల్లర్లతో మాట్లాడారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. కలెక్టర్, సివిల్ సప్లై చైర్మన్, కమిషనర్‌తో ఎమ్మెల్యే మాట్లాడారు. రెండు ఫంక్షన్ హాళ్లు తీసుకుని రెండు రోజుల్లో ధాన్యాన్ని తరలిస్తామని తెలపడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతుల నిరసనతో సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

సార్వజనీన పనుల్లో కులాల వారీగా వేతనాలు

రాజ్యాంగాన్ని హేళన చేయడమే ● వ్యకాస, కెవిపిఎస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సార్వజనీన పనుల్లో కులాలు వారిగా వేతనాలివ్వాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆలోచన చేయడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ విమర్శించారు. సబ్ ప్లాన్ నిధులు, ఎస్‌సి, ఎస్‌టి జాబ్ కార్డు దారుల బైఫర్‌కేషన్ పేరుతో గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పని చేస్తున్న ఎస్‌సి, ఎస్‌టి కూలీల వేతనాలను నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా జరిగిన ఆందోళనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిధులకు ఉపాధి హామీ పనులకు ఉన్న సంబంధం ఏమిటో కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సబ్ ప్లాన్ నిధులను డైవర్ట్ చేసి కాంట్రాక్టర్లకు అప్పగించే కుట్ర దీనిలో దాగి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ నాయకులు జి.నాగయ్య మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతనాలను సబ్ ప్లాన్ నిధుల లింకు పేరుతో ఎస్‌సి, ఎస్‌టి కూలీలకు ఆపడం వివక్ష పాటించడమేనని విమర్శించారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధుల బైఫర్‌కేషన్ పేరుతో ఎస్‌సి, ఎస్‌టి కూలీల వేతనాలను పెండింగ్‌లో పెడుతూ కేంద్ర ప్రభుత్వం వివక్షను పాటిస్తోందన్నారు. ఈ చర్య గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికే విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని చేయగలిగిన వారందరికీ విధిగా 100 రోజులు ఉపాధి కల్పన కోసం వచ్చిన చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరు గార్చే కుట్ర చేస్తున్నదని విమర్శించారు. కరోనా కారణంగా పట్టణాల నుంచి గ్రామాలకు 3.60 కోట్ల మంది తిరిగి వలసలు వెళ్లారనీ, వారందరికీ పని కల్పించేందుకు అదనపు పని దినాలు పెంచాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. అందుకు భిన్నంగా ఇప్పటికే పనిలో ఉన్నవారికి ఎసరు పెడుతున్నదని అన్నారు. తక్షణం ఉపాధి పనులు పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయాలనీ, 200 రోజులకు పనిదినాలు పెంచాలనీ, రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ , రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శోభన్ నాయక్ మూడ్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య , గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి ధర్మానాయక్ పాల్గొన్నారు.

చర్లగూడెం భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించండి

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నల్గొండ జిల్లాలో నిర్మితమవుతున్న చర్లగూడెం, లక్ష్మాపురం ప్రాజెక్టుల భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించి, పరిహారం అందించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల ఐలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములిచ్చిన నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదని తెలిపారు. పరిహారం అడిగితే వేధింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వీటిని తట్టుకోలేక చర్లగూడెం ప్రాజెక్టు భూనిర్వాసితుడు యాదయ్య ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని గుర్తు చేశారు. గతంలో కూడా ఒక గిరిజన రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. తక్షణమే భూనిర్వాసితులకు పరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలని, వెంటనే నిధులు మంజూరు చేసి ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

నేడు కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కోవిడ్-19, బ్లాక్ ఫంగస్ రోగులకు ఉచిత చికిత్సను అందించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లు రవి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు టిపిసిసి, సిఎల్‌పి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహ దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగే దీక్షా కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు, ఆయా జిల్లాల నాయకులు పాల్గొంటారని రవి పేర్కొన్నారు.

ఎస్‌వికె ఐసోలేషన్ కేంద్రానికి దాతల చేయూత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కరోనా రోగులకు ఉచితంగా సేవలందిస్తున్న సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్‌విక) ఐసోలేషన్ కేంద్రానికి పలువురు దాతలు అండగా నిలుస్తున్నారు. నగదు, వస్తురూపంలో సహాయం చేసేందుకు ముందుకొస్తున్నారు. ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీకి కె.హిమబిందు రూ.18 వేల విలువైన వాషింగ్ మెషీన్‌ను అందజేశారు. కరోనా బాధితుల దుస్తుల శుభ్రత కోసం ఇది దోహదపడుతుందని ఆమె అన్నారు. ప్యూర్ సంస్థ ఎండి, వైస్ చైర్మన్ గొల్లమూడి సంధ్య కరోనా బాధితుల కోసం ఆరు క్వింటాళ్ల బియ్యం, 60 కిలోల కందిపప్పు, 30 లీటర్ల మంచినూనె, మాస్కులు అందించారు. పాతబస్తీకి చెందిన గులాంనసీర్, గులాం బజార్, బాబుఖాన్, ఆవాజ్ నాయకులు సత్తార్ రెండు క్వింటాళ్ల బియ్యం ఇచ్చారు. నియోకర్సర్ బాధ్యులు జగదీశ్ రూ.3,500 విలువైన చికెన్ అందించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ ఎస్వీకేలో కొనసాగుతున్న ఐసోలేషన్ కేంద్రం దాతల సహకారంతో బాధితులకు పౌష్టికాహారాన్ని, మందులను అందిస్తున్నామని చెప్పారు. ఇక్కడ చేరిన వారు డాక్టర్ల సేవలు పొంది ఆరోగ్యంతో ఇంటికి వెళ్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరోనా బాధితులను ఆదుకోవడంలో, ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లోనూ ఐసోలేషన్ కేంద్రాలు ప్రారంభించాలని, ఉచిత భోజన సౌకర్యం కల్పించడంతో పాటు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1,436 మందికి కరోనా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

లాక్‌డౌన్ అమలు తర్వాత రాష్ట్రంలో పాజిటివ్ రేటు తగ్గుతూ వస్తున్నది. ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో ఇది 1.46 శాతంగా ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో శనివారం సాయంత్రం 5.30 గంటల నుంచి ఆదివారం సాయంత్రం 5.30 గంటల వరకు 97,751 మందికి టెస్టులు చేశారు. వీరిలో 1,436 మందికి కరోనా ఉన్నట్టు బయటపడింది. 14 మంది మరణించారు. ప్రభుత్వాస్పత్రుల్లో 91,523 మందికి, ప్రయివేటు ఆస్పత్రుల్లో 6,228 మందికి టెస్టులు నిర్వహించారు. మరో 1,587 మంది రిపోర్టులు రావాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం 27,016 యాక్టివ్ కేసులు న్నాయి. తాజాగా కోలుకున్న 3,614 మందిని డిశ్చార్జి

చేశారు. జిహెచ్‌ఎంసి పరిధిలో అత్యధికంగా 184 మంది, ఖమ్మంలో 148. నల్లగొండలో 118 కేసులొచ్చాయి. కామారెడ్డి జిల్లాలో ఒక్క కేసూ నమోదు కాలేదు. అతి తక్కువగా నిర్మల్ జిల్లాలో ఆరుగురు వైరస్ బారిన పడ్డారు.

42,841 బెడ్లు ఖాళీ

ఆస్పత్రుల నుంచి రోజు రోజుకు డిశ్చార్జి అవుతున్న వారి సంఖ్య పెరుగుతుండటంతో కరోనా కోసం ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా కేటాయించిన బెడ్లు ఖాళీ అవుతున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో మొత్తం 55,442 ప్రత్యేక కరోనా పడకలున్నాయి. ఇందులో 42,841ఖాళీగా ఉండగా అందులోనూ 15,492 ఆక్సిజన్ బెడ్లు, 7,762 ఐసియు బెడ్లు ఖాళీగా ఉండటం గమనార్హం.

ముక్కిపోయి..చెదలు పట్టి..!

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎలుకల పాలవుతున్న బడి బియ్యం
- తీసుకునేందుకు నిరాకరిస్తున్న పౌరసరఫరాల శాఖ
- కేరళ తరహా పిల్లల ఇంటికి పంపిణీ చేస్తే ఉపయోగం

ఉమ్మడి జిల్లాలో విద్యార్థులు, నిల్వ ఉన్న బియ్యం వివరాలు...

జిల్లా	విద్యార్థులు	నిల్వ బియ్యం (క్వింటాళ్లలో)
ఆదిలాబాద్	66,014	500
నిర్మల్	50,787	480
మంచిర్యాల	46,075	603
కుమురంభీం	46,964	256

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బడి పిల్లలకు పెట్టాల్సిన బియ్యం ఎలుకలు, పురుగుల పాలవుతున్నాయి. పాఠశాలలకు మధ్యాహ్న భోజనం కోసం అందించిన సన్న బియ్యం నెలల తరబడి నిల్వ ఉండటంతో ముక్కిపోయి.. బస్తాలు చెదలు పట్టి పనికి రాకుండా పోతున్నాయి. కరోనా కారణంగా బడులు మూతపడటంతో పాఠశాలలకు సరఫరా చేసిన సన్నబియ్యం అలాగే ఉండిపోయాయి. ఇప్పటికే లక్షల క్వింటాళ్లు బియ్యం గోడౌన్లలో మగ్గిపోతుండటంతో ఈ బియ్యాన్ని స్వాధీనం చేసుకునేందుకు పౌర సరఫరాల శాఖ అధికారులు నిరాకరిస్తున్నట్టు తెలుస్తోంది. బడుల్లో రోజుల తరబడి నిల్వ ఉంచుతూ.. ఎలుకలకు పెట్టే బదులు పేద పిల్లలకు ఇంటికి పంపిణీ చేస్తే ఉపయోగంగా ఉంటుందని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

సర్కారు బడులు, వసతిగృహాలకు మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వం రెండేండ్ల నుంచి సన్నబియ్యం సరఫరా చేస్తోంది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేస్తుంది. కిందటేడాది నుంచి కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో బడులు మూతపడ్డాయి. 2020 మార్చిలో పాఠశాలలు మూసివేయడంతో అప్పటి వరకు ఉన్న బియ్యం అలాగే ఉండిపోయింది. కిందటేడాది సెప్టెంబర్ వరకు బడులకు తాళాలు ఉండటంతో బియ్యం ముక్కిపోయాయి. మరికొంత బియ్యం ఎలుకలు, లక్క పురుగులకు ఆహారంగా మారింది. పౌరసరఫరాల శాఖ అధికారులు కూడా వెనక్కి తీసుకునేందుకు నిరాకరించడంతో వందల క్వింటాళ్ల బియ్యం ఇలా వృథా అయింది. అప్పటికే చాలా వరకు పంపిణీ చేశారు. మిగిలిన బియ్యాన్నైనా విక్రయించాలనే ఉద్దేశంతో ఉన్నతాధికారుల ఆదేశంతో టెండర్ నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 1500 క్వింటాళ్ల బియ్యం కిలో రూ.16.50చొప్పున ఇతరులకు విక్రయించారు. తాజాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో బడులు పున:ప్రారంభం కావడంతో ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన కోటా పాఠశాలలకు అందించారు. రెండో దశలో మళ్లీ కరోనా వైరస్ విజృంభించడంతో మరోసారి పాఠశాలలను మూసివేశారు. దీంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రెండు నెలల కోటా బియ్యం బడుల్లో మిగిలిపోయింది. మరోసారి పురుగులు, ఎలుకలకు ఆహారంగా మారుతోంది.

పిల్లలకు ఇచ్చినా బాగుంటుంది

ప్రస్తుతం పాఠశాలల్లో నిల్వ ఉన్న బియ్యం పౌరసరఫరాలశాఖ అధికారులు స్వాధీనం చేసుకోవడం లేదు. ఇప్పటికే గోడౌన్లలో లక్షల క్వింటాళ్ల బియ్యం నిల్వలు ఉండటంతో.. బడి బియ్యాన్ని తిరిగి తీసుకునేందుకు నిరాకరిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానే సుమారు 1839క్వింటాళ్ల బియ్యం బడుల్లోనే మగ్గిపోతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వేల క్వింటాళ్లు ఉంటుంది. ఇందులో ఇప్పటికే చాలా వరకు బియ్యం పాడైపోయినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం విపత్కర పరిస్థితిలో పిల్లలందరూ ఇంటికే పరిమితమయ్యారు. సర్కారు బడుల్లో మధ్యాహ్నం భోజనం తినేది ఎక్కువగా పేద పిల్లలే. ప్రస్తుతం వారికి సెలవులు ఉండటంతో పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు వారానికి మూడు గుడ్లు అందించేవారు. ప్రస్తుతం ఇవి లభించడం లేదు. తల్లిదండ్రులకు పనులు లభించే సమయంలోనే అనేక మంది పిల్లలు పౌష్టికాహారానికి దూరమయ్యారు. తాజాగా పనులు దొరకని ఈ సమయంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా అల్లాడిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఆలోచన చేసి పిల్లలకు ఇంటికి బియ్యం పంపిణీ చేస్తే బాగుంటుందని అనేక మంది మేధావులు అభిప్రాయ పడుతున్నారు. బియ్యంతో పాటు గుడ్లు అందిస్తే వారిలో రోగ నిరోధక శక్తి పెరిగేందుకు ఆస్కారం ఉంటుంది. కేరళ రాష్ట్రంలో ఇప్పటికే ఈ తరహా విధానం అమలు చేస్తున్నారు. బడుల్లో అందించే పౌష్టికాహారాన్ని ప్రస్తుతం ఇంటింటికీ అందిస్తూ వారిలో రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఈ దిశగా నిర్ణయం తీసుకుంటే ఆపత్కాలంలో పేద విద్యార్థులకు ఉపయోగం ఉంటుందని పలువురు కోరుతున్నారు.

పిల్లలకు అందిస్తే ప్రయోజనం

బడులకు పంపిణీ చేసిన బియ్యం వృథాగా పోయే బదులు పిల్లల ఇంటింటికీ పంపిణీ చేస్తే బాగుంటుంది. కరోనా థర్డ్‌వేవ్ పిల్లలపైనే ప్రభావం చూపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ తరుణంలో పిల్లలకు ముందస్తుగా పౌష్టికాహారం అందించి రోగ నిరోధకశక్తి పెంపొందించడం చాలా అవసరం. ఇందుకు బడుల్లో ఉన్న సన్నబియ్యంతో పాటు గుడ్లు, ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పిస్తే అనేక మంది పేద పిల్లలకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలి.

- ఎ.వెంకట్, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Registered Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531021, Andhra Pradesh
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500034, Telangana
Phone: +91 40 3980 4333; **Fax:** +91 40 3980 4320 | **Email:** secretarial@lauruslabs.com; **Website:** www.lauruslabs.com
Corporate Identity Number: L24239AP2005PLC047518

NOTICE

NOTICE is hereby given that, pursuant to provisions of the Companies Act, 2013 and rules made thereunder read with the circulars issued by the Ministry of Corporate Affairs (MCA) and the Securities and Exchange Board of India (SEBI) on May 05, 2020 and May 12, 2020 respectively and MCA Circular dated January 13, 2021 allowing the companies to hold their Annual General Meetings (AGMs) through Video Conferencing (VC) or Other Audio Visual Means (OAVM) due to COVID-19 pandemic restrictions for public gatherings, the 16th Annual General Meeting (AGM) of the Company is scheduled to be held on Thursday, the 15th day of July, 2021 at 03.00 PM through VC in compliance with the aforesaid circulars.

Further, the Register of Members shall be closed from July 09, 2021 to July 15, 2021 (both days inclusive) ('Book Closure dates') for the purpose of ascertaining the eligible shareholders for participating in AGM.

For the above purposes, the AGM Notice and the Annual Report will be dispatched electronically only to the e-mail addresses of the members registered with the Company/Registrar and Transfer Agent (RTA) / Depository Participants in due course, as per the aforesaid circulars.

In this regard, the Members whose email ids for all communications are not registered with their Depository Participants are hereby requested to register/update their email ids with the respective Depository Participants or with M/s. KFin Technologies Private Limited (the Company's RTA) by following the below instructions:

- Send a request to the Company's RTA, M/s. KFin Technologies Private Limited on the email address - einward.ris@kfintech.com with subject line: **(unit-LAURUS LABS LIMITED)** mentioning:

  a) For registering the email-address:
  - Folio No./Client Id and DP-ID;
  - Name of the Shareholder;
  - Scan copy of the Share Certificate (for Physical Holders);
  - Self-attested scan copy of the PAN Card
  - Self-attested scan copy of the Aadhar Card

The AGM Notice and the Annual Report will also be made available on the website of the Company at **www.lauruslabs.com** and The Notice can also be accessed from the websites of the Stock Exchanges i.e. BSE Limited and National Stock Exchange of India Limited at **www.bseindia.com** and **www1.nseindia.com** respectively.

The Company is providing the remote e-voting facility as well as e-voting facility during the meeting. The members who have not registered their email addresses with the Company/RTA or Depository Participants can also cast their vote through the remote e-voting system or through e-voting during the meeting and the detailed procedure for remote e-voting and e-voting shall be given in the AGM Notice.

For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : June 05, 2021

Sd/- **G. Venkateswar Reddy**
Company Secretary

epaper.prajasakti.com